8వ పాఠం మే 14-20

# వాగ్దానము

సబ్బాతు మధ్యాహ్నము మే 14

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : హెబ్రీ 7:11-19; 8:10-12; ఆది 22; హెబ్రీ 11:17; లేవి 18:21; యోహాను 1:1-3; రోమా 5:6-8; 4:1-12; ఆది 23-25.**

**కంఠతవచనం : "అబ్రహాము బహు కాలము గడిచిన వృద్ధుడైయుండెను. అన్ని విషయములలోను యెహోవా అబ్రహామును ఆశీర్వదించెను" (ఆది 24:1).**

దేవుడు వాగ్దానము చేసినట్లు శారా అబ్రహామునకు అతని ముసలితనమందు ఒక కుమారుని కనెను (ఆది 21:2). ఆ శిశువునకు అతడు ఇస్సాకు అని పేరు పెట్టెను (ఆది 21:1-5 చూడుడి). అయితే అబ్రహాము యొక్క చరిత్ర అంతటితో ముగియలేదు. ముందు ఏమి జరగనైయున్నదో తెలియని స్థితిలో తన కుమారుని బలియర్పించుటకు అతనిని తీసుకొని మోరియా పర్వతమునకువ వెళ్ళెను. ఇస్సాకునకు బదులుగా ఒక పొట్టేలును అక్కడ బలియర్పించెను (ఆది 22:13) ఆ విధముగా ఇస్సాకును కాపాడి అతని సంతానము ద్వారా ప్రజలందరు ఆశీర్వదించబడినట్లు దేవుని యొక్క ప్రణాళిక నెరవేరియున్నది (ఆది 22:17,18) ఆ సంతానమునుండే యేసు పుట్టెను (అపో.కా.13:23). అందువలన ఈ ఆశ్చర్యపరచే వృత్తాంతములో (కొన్ని విషయాలలో వణుకుపుట్టించే) రక్షణ ప్రణాళిక బయలుపర్చబడెను.

ఇక్కడ ఉన్న లోతైన ఆధ్యాత్మిక పాఠములను బట్టి అబ్రహాము యొక్క కుటుంబము కొంత నిరాశకు గురైయున్నది. అబ్రహాము యొక్క భవిష్యత్తు అంత స్పష్టముగా లేదు. మోరియా యొద్ద నిర్వహించబడిన బలియర్పణ తరువాత శారా మరణించినది. (ఆది 23) మరియు ఇస్సాకు ఒంటరి జీవితమును గడుపుచున్నాడు.

అబ్రహాముకు సక్రమమైన భవిష్యత్తు ఉండులాగున అతడే ముందుగా చొరవచూపించాడు. రిబ్కాతో తన కుమారుని వివాహమును జరిగేటట్లు ఏర్పాటు చేసెను (ఆది 24) ఆమె ఇద్దరు కుమారులకు జన్మనిచ్చెను (ఆది 25:21-23) అటు తరువాత అబ్రహాము కెతూరను వివాహము చేసుకొనుట ద్వారా వారికి అనేకమంది సంతానము కల్గెను (ఆది 25:1-6) ఈ వారము అబ్రహాము యొక్క జీవితమును గూర్చి చివరివరకు అధ్యయనము చేయబోవుచున్నాము (ఆది 25:7-11).

- మే 21, సబ్బాతు దినమున ఈ పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుదము.

ఆదివారం మే 15

## మోరియా పర్వతము

**ఆది 22:1-12; హెబ్రీ 11, 17 చదువుడి. ఈ వాక్యము యొక్క అర్థమేమిటి? అద్భుతమైనటువంటి సంఘటన నుండి ఏ ఆధ్యాత్మిక పాఠములు వస్తున్నవి?**

........................................................................................

సాహిత్య ప్రపంచములో ఆది 22 ఒక మహా కావ్యముగా పేరు తెచ్చుకున్నది. మరియు మతతత్వవేత్తలనే కాకుండా తత్వశాస్త్ర నిపుణులను మరియు కళాకారులను ఎంతోమందిని ప్రోత్సహించినది. అయితే దేవుడు పెట్టిన ఈ పరీక్ష యొక్క భావమును అర్థము చేసుకొనుటకు చాలా కష్టమైన విషయమే. మానవులను బలియర్పించుట అనే విధానము తరువాత కాలములో బైబిలు ప్రకారము నిషేధింపబడినది కాని, దానికి విరుద్ధముగా ఈ దైవ సంబంధమైన ఆజ్ఞ ఇవ్వబడెను (లేవీ 18:21) మరియు ఇస్సాకు ద్వారా ఒక శాశ్వత నిబంధనకు సంబంధించి దేవుని యొక్క వాగ్దానము ఉండగా దానికి వ్యతిరేకముగా ఇది పనిచేయుచున్నట్లు ఉన్నది (ఆది 15:5).

ఆవిధముగా చేయమని దేవుడతని పిలిచిన దానిలో ఆయన లక్ష్యమేమైయున్నది? అంత శక్తివంతముగా అతనిని ఎందుకు పరీక్షించవలసివచ్చెను?

బైబిలు అర్థము ప్రకారము "పరీక్ష" అనగా (హెబ్రీలో నిష్సా) రెండు వ్యతిరేక భావములు ఆలింగనము చేసుకొనుటని అర్థము. అది తీర్పు అనే అర్థమును సూచించుచున్నది. అందులో పరీక్షింపడిన వాని హృదయములో ఏమున్నదో తెలుసుకొనుటకు పెట్టిన తీర్పుగా దానిని భావించడమైనది. (ద్వితి 8:2ను ఆది 22:12తో పోల్చి చూడుడి). అయితే పరీక్షింపబడిన వాని పక్షమున దేవుని యొక్క కృప ఉందని నమ్మించడము కూడా ఆ పరీక్షలో భాగమైయున్నది (నిర్గమ 20:18-20).

ఈ విషయములో, దేవునియందు అబ్రహామునకున్న విశ్వాసము అతనిని తన భవిష్యత్తును (సంతతిని రాబోవు తరాలను) కోల్పోయే గండమును ఎదుర్కొనవలసి వచ్చెను. అయినప్పటికి అతడు దేవుని నమ్మెను గనుక అతనిని దేవుడు ఏమి చేయమని కోరెనో అది ఎంత కష్టతరమైనను అతడు దానిని చేయుటకు సిద్ధపడియున్నాడని అర్థము చేసుకొనవలసియున్నది. మనకు పూర్తిగా అర్థము కానిది లేక మనము చూడని దానియందు నమ్మకముంచడమే కదా విశ్వాసమంటేను?

బైబిలు ప్రకారము విశ్వాసమంటే దేవునికి ఇవ్వగలిగిన సామర్థ్యమును గూర్చిగాని ఆయనకు దహనబలి అర్పించడము గూర్చి కాదు గాని (దాని పాత్ర కూడా ఉన్నది అందులో అనుమానములేదు) (రోమా 12:1) మనము అయోగ్యులమైనప్పటికి ఆయన కృపను పొందుటకు ఆయన యందు మనము నమ్మకము పెట్టుకొనగలిగే సామర్థ్యము న్నదా లేదా అని అర్థము చేసుకొనడం చాలా ప్రాముఖ్యము.

ఈ సత్యమును గూర్చి ఈ క్రింద సూచించబడిన చర్యల ద్వారా మరొకసారి రూఢిగా చెప్పబడినది. అబ్రహాము యొక్క క్రియలన్నియు పట్టుదల గల అనేకమైన ఆయన కార్యములు తన కుమారునితో బాధతో కూడిన తన ప్రయాణము. విధేయత చూపుటకు ఆయన చూపించిన సిద్ధపాటు, తనలో ఉన్న మరియు తనకు చెందిన శ్రేష్టమైన దానిని దేవునికిచ్చుటకు చూపించిన చొరవ, ఇవేవియు ఆ పరిస్థితి నుండి అతనిని రక్షించలేకపోయాయి. ఎందువలన? ప్రభువైన దేవుడు తానే స్వయముగా ఒక పొట్టేలును దహనబలిగా అర్పించుటకు సిద్ధము చేసి

అనుగ్రహించెను. రక్షణకు నిరీక్షణయైన యేసు సూచించే అర్పణను అర్పించుట ద్వారా తన విశ్వాసము పరీక్షింపబడినది.

అప్పుడు అబ్రహాము కృప అంటే ఏమిటో అర్ధము చేసుకొనియుంటాడు. దేవుడు మనలను రక్షించుటకు మన క్రియలు కారణము కాదు గాని దేవుడు మన కొరకు చేసిన క్రియల వలన రక్షింపబడుచున్నాము (ఎఫెసి 3:8తో రోమా 11:33ను పోల్చి చూడుడి). అబ్రహామువలెనే దేవుని కొరకు పనిచేయుటకు పిలువబడితిమి. వాటిని అబ్రహాము యొక్క క్రియల ద్వారా శక్తివంతముగా బయలుపర్చబడెను (యాకోబు 2:2-23).

**వ్యక్తిగతముగా నీ విశ్వాసమును గూర్చి నీవు దానిని ఏవిధముగా చూపిస్తావనే విషయమును గూర్చి మోరియా పర్వతము మీద అబ్రహాము మరియు ఇస్సాకుల వృత్తాంతముల ద్వారా నీవు నేర్చుకున్నదేమిటి?**

**సోమవారం** **మే 16**

## దేవుడే చూచుకొనును

**ఆది 22:8,14,18 చదువుడి. ఆయనే సిద్ధము చేయును అనే తన వాగ్దానమును దేవుడు ఏవిధముగా నెరవేర్చెను? సిద్ధము చేయబడినది ఏమిటి?**

దహనబలిగా అర్పించవలసిన జంతువునుగూర్చి ఇస్సాకు అడిగినప్పుడు అబ్రహాము ఆసక్తిని కలిగించే ఒక జవాబును ఇచ్చెను. దేవుడే దహన బలికి గొర్రె పిల్లను చూచుకొనునని చెప్పెను (ఆది 22:8). అయితే ఇక్కడ హెబ్రూ క్రియాపదమును బట్టి "దేవుడు తానే గొర్రెపిల్లగా సిద్ధమవుతాడు" అని అర్ధమునిస్తున్నది. క్రియాపదము "సిద్ధము చేయును (ప్రొవైడ్) (యిల్ ఎహ్‌లో) అనగా తననే అర్పించుకుంటాడు లేక తనకే చూచుకుంటాడు అని అర్ధమునిస్తున్నది.

ఇక్కడ మనకు చూపించబడుచున్నదేమిటంటే "రక్షణ ప్రణాళిక యొక్క ముఖ్య విషయమును" తెలియజేయుచున్నాడు. ప్రభువైన దేవుడే తానే స్వయముగా బాధలను ఎదుర్కొనును. మన పాపములకు ప్రాయశ్చిత్తము ఆయనలోనే చెల్లించుచున్నాడు.

**యోహాను 1:1-3; రోమా 5:6-8 చదువుడి. సిలువ యొద్ద ఏమి సంభవించినదో అది ముందుగానే మోరియా కొండపై అర్పించబడిన దహనబలికి సూచనగా ఉన్నదని ఈ వాక్యములు మనకు ఏవిధముగా అర్ధము చేసుకొనుటకు సహాయపడుచున్నవి?**

సిలువకు ఎంతో కాలము ముందుగానే మోరియా పర్వతముపై దహన బలికి ఉపయోగపడే "పొట్టేలు యొక్క కొమ్ములు పొదలలో చిక్కుకొని" (ఆది 22:13) యన్నది యేసు వైపు నేరుగా చూపించుచున్నది.అబ్రహాము తరువాత వివరించినదాని ప్రకారము "ఇక్కడ ఆయననే చూచినది" (ఆది22:14) అబ్రహాము పలికిన ప్రవచన మాటలు అతనికి యేసే స్వయముగా అందించియున్నాడు. "మీ తండ్రియైన అబ్రహాము నా దినము చూతునని మిగుల ఆనందించెను. అది చూచి సంతోషించెను అనెను (యోహాను 8:56).

"సువార్త యొక్క వాస్తవము అబ్రహాము యొక్క మనస్సును సంతోషపెట్టుటకు, అతని విశ్వాసము పరీక్షింపబడుటకు తన కుమారుని వధించమని అతనికి దేవుడే ఆజ్ఞాపించెను. ఆ భయంకరమైన శోధన దినములలో అతడు సహించిన వేదన దేవుని చిత్త

ప్రకారమే జరిగినది. తద్వారా తన సొంత అనుభవముతో తండ్రియైన దేవుడు మానవుని విమోచనము కొరకు చేసిన బలియాగములో వున్న గొప్పతనమును తెలుసుకొనుటకు వీలుగా అబ్రహామునకు దేవుడు వేదనతో కూడిన అనుభవమును అనుమతించెను" -ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు పుట 154.

**సిలువ యొద్ద ఏమి సంభవించినది. మన నిమిత్తమై దేవుడు ఎదుర్కొనిన వేదనను గూర్చి బాగుగా అర్థము చేసుకొనుటకు పైన ఉదహరించిన విషయాలు మనకేవిధంగా సహాయపడతాయి. మనకు చేసిన దాని నిమిత్తమైన స్పందన ఏమి?**

**మంగళవారం** **మే 17**

## శారా యొక్క మరణము

ఆది22:23లో రిబ్కా యొక్క పుట్టుక సమాచారము ఇవ్వబడెను. రిబ్కాకు మరియు ఇస్సాకునకు భవిష్యత్తులో జరగనైయున్న వివాహము ఆశించిన రీతిలో జరిగినట్లు చూడగలము (ఆది 24) అదే విధముగా అబ్రహాము యొక్క భార్యయైన శారా మరణము, భూస్థాపన వివరాలు ఇవ్వబడినవి (ఆది 23) ఆమె యొక్క మరణము వలన అబ్రాహాము కెతూరాను వివాహము చేసుకొనెను (ఆది 25:1-4).

**ఆది 23 చదువుడి. అబ్రహామునకు దేవుడు చేసిన వాగ్దానము నెరవేరుటకు శారా మరణము భూస్థాపన కార్యక్రమము సహాయపడుతుంది?**

..............................................................................................

ఇస్సాకు యొక్క దహన బలి యర్పణ వృత్తాంతము తరువాత శారా యొక్క మరణమును గూర్చి ప్రస్తావించుట ద్వారా, శారా తన కుమారుడు దహనబలిగా అర్పించుటకు సిద్దము చేయబడినవాడనే విషయము ఆమెను కలతకు గురి చేసి యుండవచ్చును. ఒక విధముగా తన భర్తతో కలిసి ఆ పరీక్షలో పాల్గొని యుండవచ్చును. అబ్రహాముతో అతని ప్రయాణములోను, విశ్వాసమును కోల్పోయిన పరిస్థితులలోను ఆమె తన భర్త వెంబడియున్నది (ఆది 12:11-13).

ఇస్సాకుకు ఎదురైన సంఘటన గూర్చి శారాకు ఎంతవరకు తెలుసో మనకు తెలియకపోవచ్చును గాని కొన్ని దినములైన తరువాతనైనా ఆమె ఆ విషయమై తెలుసుకొని యుంటుందని మనము ఊహించవచ్చును. ప్రాముఖ్యమైన విషయాలలో శారా నెమ్మదిగా ఊరుకొని ఉండే తత్వము గల స్త్రీ కాదు లేక ఆమెను కలవరపెట్టే పరిస్థితుల విషయమై కూడా నెమ్మదిగా ఉండే తత్వము కాదు (ఆది 16:3-5; 18:15; 21:9,10 పోల్చి చూడుడి). ఇస్సాకును గూర్చి సంఘటన తరువాత ఆమె నెమ్మదిగా ఉండడం ఆమె మరణించిన సమయము వీటన్నిటిని బట్టి చూస్తే ప్రతి విషయములోను, భౌతికముగా ఆమె లేకపోయినా, జరిగిన సంఘటనలలో ఆమె సంబంధమును గూర్చి చెప్పుట జరిగింది. శారా యొక్క వృద్ధాప్యమును గూర్చి వ్రాయడం జరిగింది. (ఆది 23:1) అదే సమయములో అబ్రహాము యొక్క వృద్ధాప్యమును గూర్చి కూడా తెలియపర్చుట వలన, అబ్రహాము యొక్క వృత్తాంతమంతటిలో ఆమెకున్న ప్రాధాన్యత అర్ధమగుచున్నది.

పాతనిబంధన గ్రంథములో కేవలం ఒక స్త్రీయైన శారా యొక్క వయసును గూర్చి

వ్రాయడం జరిగియున్నది. దానిని బట్టి కూడా ఆమె యొక్క ప్రాధాన్యతను గూర్చి ఆ సమాచారము తెలియజేయుచున్నది. ఆమె యొక్క మరణమును గూర్చి కంటె ఆమె మరణించినపుడు భూస్థాపన చేయుట కొరకు కొనిన స్థలమును బట్టి వాగ్దానభూమితో ఆమెకున్న సంబంధమును నొక్కి చెప్పుచున్నది.

ఆమె కానాను దేశములో మరణించెను (ఆది 23:2) అని ప్రత్యేకించి పేర్కొనడమును బట్టి ఆమె దేవుడు వాగ్దానము చేసిన వాగ్దాన భూమిలోనే మరణించినట్లు అర్థమగుచున్నది. అబ్రహాము యొక్క వంశావళిలో శారా మొదటగా మరణించిన వారి జాబితాలో చేర్చబడుటే కాక, ఆమెను వాగ్దాన భూమిలో పాతిపెట్టిరి అనేది సత్యము.అబ్రహాము తనను గూర్చి ఆలోచించుకుంటూ షేతు కుమారులలో వాధించిన విధానమును చూస్తే అతడు కేవలము మరణించిన శారాను పాతిపెట్టుటయే కాదు గాని అతను కూడా అక్కడే పాతి పెట్టబడుటకు వీలుగా ఒక శాశ్వత స్థలము కొరకు చూచుచున్నట్లు కన్పిస్తుంది.

**ఆది 23:6 చదువుడి. అబ్రహామునకున్న పలుకుబడిని గూర్చి ఈ వాక్యము ఏమి వివరించుచున్నది? అతడు ఏమి చేయుట కొరకు దేవుడు అతనిని వాడుకున్నాడో అనే విషయాన్ని అర్థము చేసుకొనుట ఎందువలన ప్రాముఖ్యము?**

బుధవారం మే 18

## ఇస్సాకు కొరకు భార్య

ఆది 24లో శారా యొక్క మరణము తరువాత ఇస్సాకు యొక్క వివాహమును గూర్చి వివరించడం జరిగింది. ఈ రెండు వృత్తాంతములు ఒక దానితో మరొకదానికి సంబంధమున్నది.

**ఆది 24చదువుడి. కనానీయుల స్త్రీలలో నుండి ఒక స్త్రీ తన కుమారునికి భార్యగా రాకూడదని అబ్రహాము ఎందుకు ఆందోళన చెందాడు?**

.................................................................................................

అబ్రహాము తన భార్యను సమాధి చేయు నిమిత్తము ఒక భూమిని కొని అది అతని సంతానమునకు స్వాస్థ్యముగా ఉండబోవుచున్నదని దేవుని యొక్క వాగ్దాన ప్రకారము నెరవేర్చాలని తలంచినపుడు తన కుమారుని వివాహ విషయములో కూడా, ఇస్సాకు వాగ్దానభూమికి వెలుపల స్థిరపడకూడదని గట్టిగా నిర్ణయించుకొనెను. (ఆది 24:7) తరువాత ఇస్సాకు తన పెండ్లి కుమార్తెను శారా యొక్క గుడారములోనికి తీసుకొని వెళ్ళెను. ఇస్సాకు యొక్క తల్లి మరణము తరువాత రిబ్కా అతనికి దుఃఖ నివారణ కలుగజేసెను" (ఆది 24:67).

ఈ వృత్తాంతమంతయు ప్రార్థనలతో నిండియున్నది మరియు ప్రార్థనల యొక్క నెరవేర్పు దేవుడు ఏవిధముగా మానవుని అవసరములకు సమకూర్చునో వాటికి సంబంధించిన పాఠములు మరియు మానవులకు అనుగ్రహించబడిన స్వాతంత్ర్యము ఇటువంటి విషయాలన్నియు ఆ వృత్తాంతములో భాగములుగా ఉన్నవి. అబ్రహాము మాటలతో అది ఆరంభమైంది. అతడు దేవుని మీద ప్రమాణము చేసి మాట్లాడియున్నాడు. "పరలోకము యొక్క, భూమి యొక్క దేవుడు మొదట నీ చెయ్యి నా తొడ క్రింద పెట్టుము" అని తన పెద్ద

దాసునికి చెప్పెను (ఆది 24:3). అబ్రహాము ముందుగా "దేవుడు సృష్టికర్తయైయున్నాడని గుర్తించి యున్నాడు" (ఆది 1:1; 14:19) తరువాత మెస్సియా తన వంశావళిలో నుండి జన్మించబోవుచున్నాడని కూడా దేవుని గుర్తించెను.

అబ్రహాము మాట్లాడుతూ "పరలోకమునకు దేవుడైన యెహోవా తన దూతను నీకు ముందుగా పంపును" అని చెప్పెను (ఆది 24:7). ఇక్కడ దూతల గూర్చి ప్రస్తావించడమనగా ఇస్సాకును దహనబలిగా అర్పించుటకు అబ్రహాము సిద్ధపడినప్పుడు అతనిని సంహరించవద్దని నిలువరించినది దేవుని దూతయే. ఆ విషయాన్ని ఇప్పుడు అబ్రహాము జ్ఞాపకము చేసుకొనియున్నాడు (ఆది 22:11). విశ్వమంతటిని తన ఆధీనములో ఉంచుకొనే దేవుడు, ఇస్సాకును కాపాడిన దేవదూత ఇప్పుడు తన కుమారుని వివాహము విషయములో కూడా కలుగజేసుకొని అతని దాసునికి మార్గము సరాళము చేయుననే విశ్వాసముతో అబ్రహాము ఆ మాటలను పలికెను.

ఒకవేళ ఆ స్త్రీ దేవుని పిలుపుకు స్పందించని యెడల ఆ విషయమై దేవునికే విడిచిపెట్టుము. అంతేగాని ఎవరిని బలవంతముగా ఒప్పించవద్దని తన దాసునికి అబ్రహాము చెప్పెను. ఆయన శక్తిమంతుడైయుండి కూడా తనను ఎవ్వరూ బలవంతముగా ఒప్పుకొనకూడదని దేవుని యొక్క ఉద్దేశమైయున్నది. దేవుని ప్రణాళిక ప్రకారము రిబ్కా ఎలియాజరును అనుసరించి అతని వెంబడి రావలసియున్నది. ఆమెలో స్వేచ్ఛా చిత్తమును తన యొద్దనే ఉంచుకొనినది. తనకు ఇష్టము లేని యెడల ఆమె ఆ నిర్ణయాన్ని చెప్పే స్వేచ్ఛ ఆమెకుందని దాని భావమైయున్నది. నిజ జీవితములో ఆ స్వేచ్ఛా నిర్ణయము మానవులకున్నా దేవుడు తన ప్రేమను బట్టి, తన మంచితనమును బట్టి చివరకు మానవులను తన చిత్తప్రకారమే నడిపించును అని మనము నమ్మవలసియున్నాము.

**ఈ భూమి మీద సంభవించేవన్ని దేవుని చిత్త ప్రకారము కాకపోయినను, ఆయన అన్ని విషయాల మీద ఆధిపత్యము కలిగియున్నాడనే విషయము ఎందువలన మానవులకు ఆదరణ కలిగిస్తుంది. ఈ విషయాన్ని ఉదాహరణకు దానియేలు 2 ఎట్లు నిరూపిస్తుంది?**

## గురువారం — మే 19

## అబ్రహాము కొరకు ఒక భార్య

**ఆది 24:67; 25:8 చదువుడి. అబ్రహాము జీవితములో ఈ చివరి సంఘటనల యొక్క అర్ధమేమిటి?**

..........................................................................................

శారా మరణించిన తరువాత అబ్రహాము మరలా వివాహము చేసుకున్నాడు. ఇస్సాకు వలె అబ్రహాము కూడా శారా మరణము తరువాత ఓదార్చబడెను. తన కుమారుని మనసులో తల్లియైన శారా జ్ఞాపకాలు ఏవిధంగా నిలిచియున్నవో ఆ పితరుని యొక్క మనస్సులో కూడా శారా యొక్క జ్ఞాపకాలు అంతే స్పష్టముగా నిలిచియుండవచ్చును.

అయినప్పటికి క్రొత్తగా అబ్రహాము పెండ్లి చేసుకున్న స్త్రీ యొక్క గుర్తింపు స్పష్టముగా లేదు. దినవృత్తాంతముల గ్రంథములో హాగరు యొక్క కుమారులతో పాటు కెతూరా యొక్క కుమారులను గూర్చి పేర్కొనుటను బట్టి (ఆమె పేరు చెప్పకుండానే) చూచినయెడల,

కొంతమంది భావించుచున్నట్లు హాగరే కెతూరాయై యుండవచ్చును. మనకు నిజముగా ఏమి తెలియదు ఆ విషయము. ఒకటి మాత్రమ స్పష్టముగానే ఉంది. శారాకు తనకు పుట్టిన కుమారుని మీద ఆధ్యాత్మికముగా ఎట్టి ప్రభావము పడకుండా ఉండేందుకు హాగరు కుమారులను పంపించి వేసినట్లు కెతూరా కుమారులను కూడా పంపించి వేసెను.

ఆసక్తికరమైన విషయమేమింటే, ఆది 25:1-4; 12-18లో అబ్రహామునకు కెతూరతో పుట్టిన సంతానము యొక్క పేర్లను మరియు ఇష్మాయేలు సంతానము యొక్క పేర్లను పేర్కొనుట జరిగింది. కెతూరాతో అబ్రహాముకు వివాహమైన తరువాత వారికి ఆరుగురు కుమారులు కలిగిరి. వారితోపాటు ఇద్దరు కుమారులు ఇస్సాకు మరియు ఇష్మాయేలు అనువారందరితో కలిపి దేవుని వాగ్దానము ప్రకారము అబ్రహాము అనేక జనములకు తండ్రి వగుదువు అని చెప్పిన వాగ్దానము అలా నెరవేరియుంటుంది.

రెండవ వంశావళియైన ఇష్మాయేలునకు కూడా 12 గోత్రములున్నవి (ఆది 7:20తో పోల్చి చూడుడి). అదేవిధంగా యాకోబుకు కూడా 12 గోత్రములున్నవి (ఆది 35:22-26) అయితే దేవుని యొక్క నిబంధన వాగ్దానము ఇస్సాకు సంతానమునకు వర్తిస్తుంది కాని ఇష్మాయేలు సంతానమునకు వర్తించదనే విషయములో పరిశుద్ద లేఖనములు చాలా స్పష్టముగా వివరించెను.

ఈ రెండు వంశావళుల మధ్య అబ్రహాము యొక్క మరణ సమాచారము వ్రాయబడినది (ఆది 25:7-11) ఆ విధముగా వ్రాయుట దేవుని యొక్క దీవెనలకు సాక్ష్యముగా నిలిచియున్నది. అనేక సంవత్సరాలకు పూర్వమే దేవుడు అబ్రహాముతో చేసిన వాగ్దానమును బట్టి అతడు బహువృద్ధుడై మరణిస్తాడనే విషయము (ఆది 15:15) మరియు దీర్ఘాయుష్మంతుడై మరణించుననే సంగతి నెరవేరింది. (ప్రసంగి 6:3తో పోల్చి చూడుడి).

చివరిగా దేవుడు తాను తన దాసుడైన అబ్రహాము విషయమై చేసిన కృపా వాగ్దానము నెరవేర్చినట్లు లేఖనములు చూపించుచున్నవి. పాతనిబంధనలో విశ్వాసము ద్వారా రక్షణ భాగ్యము కలుగుతుందనుటకు ఒక గొప్పది కాకపోయినా మంచి ఉదాహరణగా నిలిచియున్నది (రోమా 4:1-12 చూడుడి).

**శుక్రవారం** **మే 20**

## అదనపు అధ్యయనము

అబ్రహాము ఒక సామాన్యమైన ప్రవక్తగా ఉన్నందున దేవుడు తన ప్రణాళికలను అతనితో పంచుకున్నాడు. (ఆది 18:17) దేవుడు అబ్రహాము యొక్క మానవ పరిస్థితులలోనికి వచ్చి అతనితో తన కుమారుడైన ఇస్సాకును బలియర్పణ చేయమని చెప్పుట ద్వారా దేవుడు తన రక్షణ ప్రణాళికను అబ్రహాముతో కొంతవరకు పంచుకున్నట్లు అయ్యింది. దేవుని ప్రణాళిక ప్రకారము తన కుమారుని బల్యర్పణ ద్వారా రక్షణ ప్రణాళిక పూర్తగునని చెప్పెను.

లోక పాపముల నిమిత్తము దేవుడు తన కుమారుని బలిగా అర్పించుట అనునది ఒక విధముగా ఇస్సాకును బలిగా అర్పించుటకు సిద్దపడిన వానికి సూచనగా ఉన్నది. మానవునికి రక్షణ సువార్తను గూర్చి దేవుడు అబ్రహామునకు వివరించుట జరిగింది. ఆ ప్రణాళిక ఏవిధముగా ఉంటుంది. అందులో ఇమిడియున్న సత్యమును స్పష్టముగా

అబ్రహామునకు వివరించుటకు, దేవుడు తన విశ్వాసమును పరీక్షించుట ద్వారా వివరించెను. తనకు అతిప్రియమైన కుమారుని వధించవలసి వచ్చినను వెనుకాడకుండా ఆవేదనను భరిస్తూ భయంకరమైన శోధనను ఎదుర్కొనుట ద్వారా అబ్రహాము దేవుని చిత్తమును నెరవేర్చుటకు సిద్ధపడెను. పతనమైన మానవుని తిరిగి తన పునః స్థితికి రక్షించుటకు రక్తము చిందించవలసియున్నదనే సత్యమును అబ్రహామునకు దేవుడు చెప్పుట ద్వారా అతడు పొందే వేదనతో పాటు పాప క్షమాపణ కొరకు ఆవిధముగానే దేవుడు కూడా తన కుమారుడు మరణించుట కొరకు పంపబోవుచున్నాని తన రక్షణ ప్రణాళికను అబ్రహాముతో పంచుకున్నాడు- ఎలెన్ జి వైట్, సంఘటమునకు సాక్ష్యములు, సంపుటి 3, పుట 369.

"అబ్రహాము తన వృద్ధాప్యములో ఉన్నాడు. మరణించుటకు సిద్దముగా ఉన్నాడు. తన సంతానమునకు సంబంధించి దేవుని వాగ్దానము నెరవేరునట్లు ఇంకా ఒక విషయమును పూర్తి చేయవలసియున్నాడు. తన తదనంతరము దేవుని చేత నియమింపబడిన ఇస్సాకు దేవుని ధర్మశాస్త్రమును గైకొనుటలోను మరియు ఎన్నిక చేయబడిన జనాంగమునకు తండ్రిగాను నియమింపబడవలసియున్నది. అయితే అప్పటికింకా ఇస్సాకునకు వివాహముకాలేదు. కానాను ప్రజలు విగ్రహారాధికులై యున్నారు. తన ప్రజలకును మరియు అన్య ప్రజలకును మధ్య వివాహములను దేవుడు నిషేధించాడు. ఒకవేళ అట్టి వివాహములు జరిగినచో వారి జీవితాలు మత ద్రోహమునకు దారి తీయవచ్చు. తన కుమారుని చుట్టూ ఉన్న అవినీతిపరమైన ఆచారాలు, వాటి ప్రభావము కుమారుని మీద పడకూడదని ఆయన నమ్మకము, అందుచేత కుమారుని వివాహము విషయము అతి ప్రాధాన్యమైన అంశముగా అబ్రహాము మనసులో మిగిలిపోయింది. అతని వివాహము చేయాలని తలంచాడు. ఇస్సాకు తన తండ్రిని నమ్మిన వాడై వివాహము విషయం తండ్రి నిర్ణయానికి విలువనిచ్చాడు. దేవుడే తనకు సాటియైన సహాయమును అనుగ్రహించునని నమ్మెను" -ఎలెన్ జివైట్ పితరులు మరియు ప్రవక్తలు, పుట 171.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. మీ తరగతిలో అబ్రహాము తన కుమారుడైన ఇస్సాకును బలి అర్పించుటకు అంగీకారమును తెల్పినదాన్ని చర్చించండి. దీనిద్వారా ఎట్టి విశ్వాసము కలిగింది. ఎందువలన ఆసక్తి కల్గించినా ఆందోళన కూడా కల్గించింది?
2. స్వేచ్ఛా చిత్తమంటే ఏమిటి? అది ఉంటే మన విశ్వాసమునకు అర్ధము లేదు. స్వేచ్ఛ గూర్చి బైబిలు ఉదహరణ ఏది? మానవులు తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే, చివరిగా దేవుని చిత్తము నెరవేరును అంటే ఏమిటి?

❖❖❖